



# తీయని ఓటమి

**-డా. శాంతిశ్రీ**

రాత్రి ఎనిమిది గంటలకే రామాపురం నిద్రలోకి జారింది.

రేపటి శుక్లపక్ష చంద్రుడికి స్వాగతంలా...నింగినిండా తారల్ని చల్లి ఎదురుతెన్నులు చూస్తోంది అమావాస్యనిశి.

రామాపురానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న అడ్డరోడ్డు వైపు నడుస్తున్నాడు సీతాపతి. ఊళ్లోకి వచ్చే 'గ్రామణి' బస్సు 'మా సెంటర్ నించీ బయలుదేరాలంటే, మా సెంటర్ నించే బయలుదేరి తీరాలని' గ్రామంలోని రెండు వర్గాలు ఘర్షణపడి డ్రైవర్ని కొట్టిన నేపథ్యంలో..వారం రోజులుగా ఊళ్లోకి రావటం లేదు. అడ్డరోడ్డు నించి వెళ్లే చివరి బస్సు అందుకోవాలన్న సీతాపతి ప్రయత్నం...రాళ్లు బయటపడి గతుకులు దేరిన కంకరరోడ్డుపై చీకటిలో సాగుతోంది. పైగా అతనికి పాములంటే చచ్చేంత భయం. మెలకువతోనే కాదు..నిద్రలో కూడా! అందుకే..నక్షత్రాల వెలుగులో కళ్లు రిక్కించి చూస్తూ ఆచితూచి అడుగులు వేస్తున్నాడు.

కలల్లో పాములు కనిపించేవారికి 'ఆ కోరికలు' ఎక్కువని స్వప్నశాస్త్రం చెప్తున్నదట! సీతాపతి విషయంలో అదెంతవరకు నిజమో అర్థంకాని విషయం. ఎందుకంటే...అతనికిప్పుడు ముప్పయ్యారేళ్లు! అది వృద్ధాప్య మనదగిన వయసేంకాదు గానీ, బ్రహ్మాచర్యంలో ఉండాల్సిన వయసు మాత్రం కాదుమరి! చక్కని రూపం, అవసరాలకి కరువులేని ఉద్యోగం...అయినా అతను ఎందుకింకా పెళ్లి చేసుకోలేదో?! అని కాకుల్లాంటి లోకులు చెవులు కొరుక్కోవచ్చుగాక...అతని కారణాలు అతనికున్నాయి.

సీతాపతి ఆరుగురు బిడ్డల తండ్రికి పెద్దకొడుకు. ఒక అక్క, ఇద్దరు తమ్ముళ్లు, ఇద్దరు చెల్లెళ్లు! నెల జీతంతో సంసారభారం మొయ్యలేక తండ్రిపడిన తిప్పలు బాల్యం నుంచీ అతనికనుభవమే! అక్క పెళ్లి చేసేసరికే అలిసిపోయిన తండ్రి, యిక నావల్లకాదన్నట్లు...శాశ్వత నిద్రపోయిన దరిమిలా కుటుంబ బాధ్యతలు సీతాపతి మీద పడ్డాయి. పదేళ్లు గడిచేసరికి..డిగ్రీలు పూర్తి చేసిన తమ్ముళ్లు చిన్నాచితక ఉద్యోగాల్లో చేరి...అన్నకి భారం కాకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారు. రెండేళ్లక్రితమే పెద్ద చెల్లెలి పెళ్లి చేశాడు.

చిన్న చెల్లిపెళ్లి నిశ్చయమైంది. ఆ పనిమీదే సీతాపతి వియ్యాలవారి ఇంటికి రామాపురం వచ్చాడు. పాతికేళ్ల వయసులోనే మూడు పాతికల బాధ్యతలు నెత్తినేసుకుని...పదేళ్లలో వాటిని నెరవేర్చి...విసుగు, విరక్తిలలో నిండా మునిగి ఉన్న అతనికి.....ఈ ఒక్క బాధ్యత నెరవేరిస్తే, ఆనక తన పెళ్లితో వచ్చే సరిక్రొత్త బాధ్యతల 'బాదరబందీ' లేకుండా...బ్రహ్మాచర్య జీవనం గడుపుతూ ప్రశాంతంగా ఉండిపోవాలని కోరిక!

అందుకే....తనమీద అమితమైన ప్రేమ పెంచుకుని ''నువ్వే నా భర్తకావాలి! నీకోసం వెయ్యి జన్మలైనా నిరీక్షిస్తా!''నంటూ అపర మంగమ్మలా శపథం చేసిన నీరజకి తన మనసులో మాట చెప్పాడోసారి.

''పెళ్లి చేసుకుంటేనే వస్తాయనీ......కాకపోతే తప్పుతాయనీ..నువ్వు అనుకుంటున్న బాధ్యతలూ... బాధలూ...నువ్వు పెళ్లిమానేసినంతలో రాకమానవు. ఉప్పూ, కారం తింటున్న నీ యింటి ఆడపడుచులు సంసారాలు చెయ్యకమానరు, బిడ్డాపాపల్ని కనకామానరు. పురుళ్లని పుట్టింటికి రాకా మానరు. ఇవన్నీ నువ్వు కాదనలేని అనుబంధాలు, సాంప్రదాయాలు. కనుక. యివన్నీ తప్పవని ఎలాగూ తేలిపోయింది గనక, పనిలో పని..నా మెళ్లోనూ మూడు ముళ్లు వేసెయ్!'' అంటూ మీదకు దూకి వాటేసుకున్నంత పనిచేసింది. మేనమామ కూతురు..నీరజ.

ఆమెను చిరాగ్గా విదిలించుకుని, దూరం జరిగాడు. చుట్టూ చూశాడు. ఎవ్వరైనా తమని చూస్తున్నారేమోనన్నట్లు! తరువాత ఆమె నలిపేసిన షర్టు కేసి చూసుకున్నాడు. నీలాకాశంలా ఉన్న షర్టు మీద ఆరీఆరని తిలకంబొట్టు ఆమె ప్రేమని ముద్రించింది. రుమాలుతో దాన్ని తుడిచే ప్రయత్నం



చేస్తూ ''షర్టు పాడైంది!'' గొణిగాడు.

''పడినముద్ర చెరిగిపోదురోయ్..వన్నె కాడ!'' కూనిరాగం తీసి, ''నీ తీరుకి నా మనసే పాడైపోయింది మరి! అయినా ఈ షర్టంటే నీకంత యిష్టమా?'' అడిగింది నీరజ.

''చాలా!''

''అంటే 'ఆ యిది' కూడా ఎక్కువే ఉండాలే!'' అదోలా చూసింది.

''ఏ యిది?''

''నీలిరంగుని ఎక్కువ యిష్టపడేవారికి 'నీలిక్రియ'లంటే కూడా యిష్టమెక్కువుం టుందని ఓ అమెరికన్ వాత్స్యాయన్ సెలవిచ్చాడట! మరి...నువ్వేమిటిలా?..బుద్ధావతా రంలా!''

''అవును...నేను బుద్ధావతారాన్నే!''

''ఆ..ఆ బుద్ధుడు కూడా శృంగార సాగరమధనం తరువాతే బోధివృక్షం కిందికి చేరాడట..తెలుసా?'' కవ్వింతగా కన్నుగీటింది.

''నామీద అలాంటి ఆశలేం పెట్టుకోవద్దని చెప్పానా! నిద్రిస్తున్న సింహాన్ని గిల్లి రెచ్చ గొట్టకు!''

''ఒకే! సింహాన్నని నువ్వే ఒప్పుకుంటున్నావు గనక నిద్రలేచిందాకా నిరీక్షి స్తాను..బావా! మహానుభావా! అదేదో త్వరగా లేచేందుకు కనీసం అలారమైనా పెట్టు కోనీ!'' మళ్ళీ అతని మీదకు దూకబోయింది.


''పిచ్చిమొహమా! రుచి ఒకసారి అనుభవంలోకి వస్తేనే మళ్ళీ మళ్ళీ కావాలనిపించవ చ్చుగానీ...'' అంటూండగానే అడ్డుకుంది నీరజ.

''నీ జిహ్వానాడుల విజ్ఞానం అన్నిరుచులకీ వర్తించదు బావా! అయినా, కామిగాని వాడు మోక్షగామికాలేడట! విశ్వామిత్రుడంతటి మహర్షి కూడా మేనక కనిపించ గానే..తపస్సుకి 'టూచ్' అని...ఇనపకచ్చడాన్ని విసిరికొట్టి అనంగరంగంలో తేలియా డాడు. ఆఫ్టాల్ నువ్వెంత? ఎప్పటికైనా...ఈ సింహం జూలు పట్టుకుని శోభనం గదిలో ఆడించకపోతే నాపేరు నీరజ కాదు!'' మూతిమీద చేయిపెట్టి మీసం మెలేస్తున్నట్లు అభినయిస్తూ అందామె.

''సుబ్బలక్ష్మి! అని మార్చుకుంటావా?'' నవ్వాడు.

నీరజ బుంగమూతి పెట్టి ''వ్వెవ్వెవ్వె'' అంటూ వెళ్ళిపోయింది.

రుచి తెలియని జ్ఞాపకాలతో అడ్డరోడ్డు చేరాడు సీతాపతి. అలసటగా రోడ్డు వార




నున్న అరుగుమీద చతికిలబడ్డాడు.

ఆ అరుగుమీద ఒక స్త్రీ కూర్చొని వుంది. ప్రక్కనున్న గంపనించీ ముదరమా గిన జామపళ్ళ వాసన. ఆ ప్రదేశమంతా అలుముకున్నట్లుంది.

''నెల్లూరు బస్సెళ్ళిందా?'' అడిగాడు సీతాపతి.

''ఎప్పుడో ఎళ్ళిపోయింది!''

హతాశుడయ్యాడు సీతాపతి. ఉదయం అయిదు గంటలకే యిక బస్సు.

ఈ చీకట్లో..అప్పటివరకూ ఎలా? పోనీ..వియ్యాల వారింటికి తిరిగి వెళితే? మళ్ళీ నాలుగు..నాలుగు, ఎనిమిది కిలోమీటర్లు నడవాలి. అది అసాధ్యం!

'అనివార్యమైనప్పుడు రాజీపడటమే ఉత్తమం!' సూక్తి గుర్తు చేసుకుని మానసికంగా రిలాక్సయ్యాడు.

''ఏ వూరెళ్ళాలి బాబూ?''

''ఉదయగిరి'' అంటూ చుట్టూ కలయచూశాడు.

దూరంగా..నిర్భయంగా...రేపటి తనలా ఒంటరిగా...గంభీరంగా నిలిచివుంది కొండ. కొండ సానువులో అక్కడక్కడ...ఆకాశంలోని నక్షత్రాలు రాలిపడ్డట్లు..మినుకుమి నుకు మంటున్నాయి దీపాలు!

అరుగుమీద నడుంవాల్చి ఆకాశం వైపు చూశాడు. కొండచాటు నుంచి ఒక్కొక్కటిగా పైకొస్తున్న మేఘాలు మెలమెల్లగా నింగినంతా పరుచుకుంటూన్నాయి.

చల్లని గాలి తెమ్మెర అతని ఒళ్ళు నిమురుతూ వెళ్ళింది. అది మోసుకొచ్చిన జాంపళ్ళ వాసన ఆకలిని తట్టి లేపింది.

''జాంపళ్ళున్నాయా?''

గంపలోంచీ రెండుపళ్ళు తీసి, వాసన చూసి ''అమ్ముకొనొస్తున్నా! ఉన్నోటిలో యియి బాగుంటయి..తిను!'' అందించి అతనిచ్చిన చిల్లర సంచీలో వేసుకుంది.

పండు తింటూ, ''నువ్వే వూరెళ్ళాలి?'' ఎవ్వరైనా కానీ, పక్కన మరోమనిషి ఉన్న ప్పుడు మౌనంగా ఒంటరితనంలో కూరుకుపోవటం అవివేకమనిపించింది.

''మా మావ నెల్లూరి నుంచొచ్చే బసులో దిగాల! పళ్ళ బుట్టలేసుకొత్తాడు. చెరోటీ మోసుకుని ఇంటికి పోవాల! అదిగో...దూరంగా దీపాలు కనపడుతున్నయ్యే..ఆడే మాయిల్లు!'' కొండకేసి చూపిస్తూ అంది.

పండ్లు తినేశాడు. ఆకలి కొంత ఉపశమించింది. అప్పటికి మబ్బు దొంతర్లు నింగి నంత వ్యాపించి, నక్షత్రాల చిరువెలుగుని కూడా మింగేశాయి.

మట్టివాసన, చల్లటి వానగాలీ సోకుతున్నాయి. ఏ క్షణాన్నయినా భోరున కన్నీరు కార్చేలా వుంది ఆకాశం. అందుకు సూచనగా సన్నటి చినుకులు మొదలయ్యాయి.

అప్పుడే వచ్చింది నెల్లూరు నుంచీ రావాల్సిన బస్సు.

ఎవరూ దిగలేదు, వీళ్ళు ఎక్కలేదు.

వెళ్ళిపోయింది.

ఆమె గంప తలకెత్తుకుని, ''ఎల్తాబాబూ!'' అంటూ కదిలింది.

ఆమె వెళ్ళిపోయాక ఒంటరిగా మిగిలిన సీతాపతికి వర్షమే తోడు! కనీసం తలదాచుకోను పిడికెడు వసత యినా లేని ఆ అడవి ప్రాంతంలో...భగవంతుడి మీద భారం వెయ్యటమొక్కటే మిగిలిన మార్గం.

## A జోక్స్

### బిజీ

''పెళ్లి అయినప్పటి నుంచి అసలే కన పడ్డం లేదు. అంత బిజీగా వున్నావా?'' అడిగాడు రాము, గోపీని.

''అవునురా, లుంగీ కట్టుకోటానికి కూడా సమయం వుండడం లేదు'' చెప్పాడు గోపీ.

-విక్రం (ఎల్.ఎం.డి.కాలనీ)

### కాస్త...

రోడ్డు మొత్తం గతుకులు. పైగా వర్షా కాలం కావడంతో రోడ్డంతా నీళ్లతో నిండి వుంది. చీర తడుస్తుందని కుచ్చిళ్లు పైకెత్తుకుని రోడ్డుమీద నడుస్తోంది చింతామణి. అంతలో ఒకతను కారు నడుపుతూ గోతిలో పడి ముందుకెళ్లాడు. గోతిలో నీళ్లు చింతామణిమీద చిమ్మాయి. ఆమె కోపంగా- ''ఏం కనపడ్డం లేదా?'' అని అరిచింది.

''ఇంకాస్త పైకెత్తితే పూర్తిగా కనిపిస్తుంది'' చెప్పాడ డ్రైవర్.

### ఇష్టం

రసరాజు చాలా రసికుడు. ఓసారి వాళ్ల ఆఫీసులో మేనే జర్ స్టాఫ్ అందరికీ మందు పార్టీ ఇస్తున్నాడు. వాళ్లు ఆడ వాళ్ల గురించి మాట్లాడుకోసాగారు.

రసరాజుని వాళ్ల మేనేజర్ ''రాజూ! నీకు ఆడవాళ్లలో ఏ భాగం అంటే ఇష్టం?'' అనడిగాడు.

''ఆమె ఎటు వైపు తిరిగి నిలబడుతుంది అనే దానిమీద ఆ ప్రశ్నకు సమాధానం ఆధారపడి వుంటుంది సార్'' చెప్పాడు రసరాజు.

-గుత్తుల శ్రీనివాసరావు (దెంతికుర్రు)

అయిదు నిమిషాలై వుంటుందేమో!

ఆమె తిరిగొచ్చింది.

''మతి మాలిన దాన్ని! వాన కుమ్మరించేట్టుంది. ఏడ తొంగుంటావ్? రా బాబూ! మా ఇంటికెల్దాం!'' సాటి మనిషిని గురించి ముందే ఆలోచించనందుకు నొచ్చుకుంది.

ఆ దేవుడే ఆమెను వెనక్కి పంపాడేమో అనిపించింది.

మరో గత్యంతరమూ లేదు. లేచాడు.

ఇద్దరూ నడుస్తున్నారు.

''పాపం! ఆడు ఏ లారీ అయినా పట్టుకుని వత్తాడేమో! రెండు గంపలు మోసుకుని అంతదూరం ఎట్టావత్తాడో..ఏంటో? పోనీ..ఉందునా? అనుకుంటే..వానలో తడుత్తూ ఎందుకున్నావని కూకలేత్తాడు. ఆడికి నేనంటే పేణం బాబూ! రెక్కలు ముక్కలు నేసుకుని కట్టపడతాడు. ఉన్నంతలో కంటికి రెప్పలా సూసుకుంటాడు. వచ్చే జనమలో నేను పెద్ద ఉజ్జోగం సేత్తా! అప్పుడు నిన్ను మారాణిలా సూసుకుంటానే అంటాడు. అట్టాటి తీపి ఆశలతోటే బతికేత్తన్నాం బాబూ...'' ఆమె మాట్లాడుతూనే ఉంది. ఆ మాటల్లో వాళ్ల అనురాగం, ఆప్యాయత, అన్యోన్యతలతోపాటు మావ రాలేదన్న దిగులు; ఆశే ఆమెకి ఊపిరన్న సత్యం ద్యోతకమవుతున్నాయి.

వంకరటింకర కాలిబాటలో ఆమె వెనుకే నడిచాడు సీతాపతి.

ఇల్లు చేరేసరికి ఇద్దరూ పూర్తిగా తడిసిపోయారు.

గాలికి ఆరిపోయిన దీపం వెలిగించి, తలుపులా ఉన్న తడికె తాడు విప్పింది. ఆ వెలుగులో చూశాడు సీతాపతి...చిన్న గుడిసె! తలుపుకి తాళం అవసరం లేనంత పేదరికం! బయట..వాళ్ల బతుకుల్లా చిన్న చివికిపోయిన పందిరి.

పందిరికింద కుక్కి మంచం వాల్చి 'కూకోబాబూ!' అంది.

కూర్చున్నాడు...తన పరిస్థితి తలుచుకుంటూ.

కాసేపట్లో మళ్లీ వచ్చి ''బాబూ! ముందా తడిబట్టలిప్పేసి ఆరెయ్యి, ఈ పంచెకట్టుకో, పొంతలో ఉడకునీళ్లున్నయ్యి, తానం చేసిరా, సలితీరుద్ది, ఈలోగా బువ్వఉడికిపోద్ది!'' అంది.

''ఊహూ! అన్నం వండొద్దులే!'' మొహమాటంగా అన్నాడు.

''నువ్వెంత ఆకలిమీదున్నావో నాకు తెల్దాబాబూ! లే! ముందు తానం సెయ్!'' లేచిందాకా వదల్లేదు.

స్నానం ముగించాడు. ప్రాణం కుదుపడినట్లుంది!

పది నిముషాలు ఎలాగో గడిచింది.

అన్నం వార్చి వచ్చిందామె. ''ఈ సలికి బయటెందుకు? లోనకూకో!''

''ఫరవాలేదు!'' మళ్లీ మొహమాటం.

''నువ్వీడ కూకుంటే...నేను తానం చేసేదెట్టా?'' సూటిగా చెప్పేసింది.

గుడిసె లోపల చాపమీద బుద్ధిమంతుడిలా బాసింపట్టేసుకుని కూర్చున్నాడు.

ఆమె స్నానం చేసొచ్చాక...అన్నం పెట్టింది.

పండుమిరప్పచ్చడి వేస్తూ ''పేదోళ్ల తిండి...ఇదే కూర, పప్పు, పాయసం..అన్నీ అనుకుని తినెయ్'' అంది ఎదురుగా కూర్చుని.

**అతని చేతులామెను అనియంత్రితంగానే బంధించాయి. వ్రేళ్లు తనువంతా తడిమాయి. అప్పుడు తెలిసిందతనికి... ఆమె అనాచ్ఛాదితంగా ఉందని. ఆమె వక్షోజాలు అతని ఎదకేశారణ్యాన్ని అణచివేస్తూ, ప్రక్కటెముకల గట్టితనంతో పోటీపడుతున్నాయి. తనువుల తపనల తాకిడిలో పుట్టిన ఉష్ణం వేడి నిశ్వాసగా గదంతా పరుచుకుంది.**

వేడి అన్నంలో పచ్చడి కలిపి తింటుంటే అమృతంలా వుంది రుచి. కారం చూస్తేనే ఎక్కిళ్లొచ్చేవి....యిప్పుడు..వాన మహిమ!

''పెళ్లయిందా?'' అడిగింది.

''లేదు!''

''ఎందుకని?''

''ఇష్టం లేక''

''నీకేం తక్కువని?'' అంది. ఆ మాట నీరజ ఎన్నోసార్లన్నమాట!

ఏం చెప్పాలి? ''అంత చిన్న గుడిసెలో..నిరుపేదరికంలో బ్రతుకుతూ..నీకు నేను...నాకు నువ్వు...అన్నట్లు తోడునీడగా ఉంటూన్న..వాళ్లకి లేని బాధలు, కష్టాలు నిజంగా తనకి ఉన్నాయా?'' ఖచ్చితంగా లేవు.

నవ్వి ఊరుకున్నాడు. భోజనం పూర్తయింది.

ఆమె పాత్రలు సర్దిపెడుతుంటే ''నువ్వు తినవా?'' అన్నాడు.

''కూసేపు సూత్తా! మావొత్తాడేమో! తరువాత తింటాలే, నువ్వా సాపమీదే తొంగో!'' అంటూ దుప్పటి అందించింది.

నడుం వాల్చిన కొద్ది క్షణాల్లోనే నిద్రలోకి జారాడు సీతాపతి. తన మావ పంచెకట్టుకుని, రోజూ తామిద్దరూ పండే సాపమీద హాయిగా నిద్రపోతున్న అతని రూపాన్ని రెప్పపాటు చూసిందామె.

తడికె సందుల్లోంచీ లోపలికి ప్రవేశిస్తున్న గాలికి ఊగిసలాడుతూ వెలుగుతోంది దీపం.

రోజూ మావపక్కలో వెచ్చగా తొంగుండే అలవాటు. శిలావిగ్రహంలోనైనా కదలిక రేపే వాతావరణం..చలిగాలీ..వాన..ఇప్పటికిప్పుడు మావొస్తే బావుణ్ను! ఆమె మనసు దీపంలానే రెపరెపలాడింది!

ఎక్కడో వీధికుక్క మొరుగుతోంది!

★★★

గాఢనిద్రలో ఉన్నాడు సీతాపతి.

''నీకేం తక్కువని?'' నిలదీస్తోంది నీరజ.

బిక్క మొహం వేశాడతను. అప్పటికే ఆమె పెదవులతని పెదవులతో ముడిపడిపోయాయి. శరీరమంతా ఏవో ప్రకంపనాలు ప్రభంజనంలా ఎగిశాయి. వారించాలన్న ప్రయత్నం ఆలోచన స్థాయిలోనే ఆగిపోయింది.

అతని చేతులామెను అనియంత్రితంగానే బంధించాయి. వ్రేళ్లు తనువంతా తడిమాయి.

అప్పుడు తెలిసిందతనికి...ఆమె అనాచ్ఛాదితంగా ఉందని. ఆమె వక్షోజాలు అతని ఎదకేశారణ్యాన్ని అణచివేస్తూ, ప్రక్కటెముకల గట్టితనంతో పోటీపడుతున్నాయి. తనువుల తపనల తాకిడిలో పుట్టిన ఉష్ణం వేడి నిశ్వాసగా గదంతా పరుచుకుంది.

కొన్ని సంవత్సరాలు 'ఇది' అని తనకే స్పష్టంగా తెలియక, అణచివేతకు గురై పుట్టిన విరక్తిస్థానంలో ఒక అనిర్వచనీయ




## 'కామ' రిలీజయ్యేనా?

టైటిల్‌లోనే సెక్స్‌ని తెలియజేస్తూ పత్రికల్లో హాట్ హాట్ స్టిల్స్‌తో వచ్చిన పాపులారిటీతో కొత్త తారలున్నా కూడా బయ్యర్స్‌లో బ్రహ్మాండంగా బిజినెస్ చేసుకుందిట 'కామ' చిత్రం. ఇంకా ఈ సినిమా విడుదల కాకుండానే ఈ చిత్ర నిర్మాత శిల్పా శెట్టి హీరోయిన్‌గా మరో సినిమాని ఎనౌన్స్ చేసేశాడు. అయితే ఈ 'కామ' సినిమా రిలీజ్ అవుతుందా అని చెవులు కొరుక్కుంటున్నారిప్పుడు సినీ జనాలు. ఈ సినిమా రూపొందిన విధానాన్ని బట్టి సెన్సారు నుంచి బయట పడ్డం అంత తేలిక కాదు అంటున్నారు. బయటపడినా భారీగా కట్స్ పడొచ్చు, ఇక అలా కటింగ్‌లెక్కువగా పడితే అందులో 'పసందు'గా ఏముంటుంది? అని కూడా చెప్పుకుంటున్నారు.

-జె.ఎం.

# శూకర వేదాంతులు



'పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా?' అని ఎద్దేవా చేశాడు వేమనంతటి సిద్ధయోగి. మనం వరహాన్ని విష్ణుమూర్తి ఎత్తిన దశావతారాలలో మూడవదిగా భావించినా అది కనిపిస్తేనే చీదరించుకుంటాం. రాళ్లు తీసుకుని తరిమికొడ్తాం.

'పురుషుల్లో పుణ్య పురుషులు వేరయా' అని వేమనగారే చెప్పినట్లు పందుల్లో కూడా జ్ఞానపందులు వున్నట్లు దాఖలాలున్నాయి.

1833లో లండన్‌లోని బార్థలమ్యూ సంతలో ప్రదర్శనకి ఒక పందిని తీసుకువచ్చారు. అసలు పేరు టోబి అయినా దాని గొప్పను తెలియజేసేటట్లుగా దానికి 'చైనా దేశపు శూకర వేదాంతి' అని పేరు పెట్టారు. ఈ శూకర రాజాన్ని అసామాన్య మేధావిగా పరిగణించవచ్చు. అది మాటలను ఉచ్చరించడం, అక్షరాలు చదవడం, లెక్కలు చేయడం, సూర్యుని ఉదయాస్థమయ స్థానాలు చూపడం, అట్లాసులో భూఖండాలను గుర్తించడం వంటి క్లిష్టకార్యాలను అవలీలగా చేసేదట. అంతేకాదు, ఇరవై చేతి రుమాళ్లను కళ్లకు కట్టుకుని వాచిని చూసి గంటలు నిముషాలు ఖచ్చితంగా చెప్పడం, పేకముక్కల్ని గుర్తించడం, అడిగినవారి వయసు తెల్పడం వంటివి కూడా సులువుగా చేసేదట. ఎవరు ఏ ప్రశ్న అడిగినా జవాబు చెప్పేదట. ఇవి చాలక అవి దాని జాతి పందులలో దాని వేరే వేరేన్నట్లు భేషైన దేహఛాయను కలిగి వుండేదట. దాని దేహ నిర్మాణం నిర్దుష్టంగా, స్వభావం సాధుగా వుండేదట.

అదే సంతలో మరో పోటీ పంది కూడా వచ్చిందిట. దానికి 'సంభ్రమం కలిగించే విజ్ఞానం గల పంది' అన్న పేరు పెట్టి ప్రదర్శించారు. అది ఇతరులు నోరు విప్పకపోయినా వారి అంతరంగని ఆలోచనలను చదివి బయటపెట్టేదట!

ఇవన్నీ వింటుంటే పూర్వజన్మ సిద్ధాంతంలో విశ్వాసం కలగడం లేదూ? మహాజ్ఞానులెవరో శాపవశాత్తు ఈ శూకరాలుగా జన్మ ఎత్తారో ఏమో! అనుకుందామా!

**-కె. ఆర్. కె. మోహన్**

★

ఆనందానుభూతి! తృప్తి మెల్లగా స్థిరపడుతున్నాయి.

ఆమె అంతకంటే రెచ్చిపోయి వుంది కాబోలు!...ఆవేశంగా అతని పై పెదవి కిసుక్కున కొరికింది. ఉలిక్కిపడి లేచాడతను. చాపమీద ఒంటరిగా...పక్కన నీరజ లేదు..దీపం వెలుగులో చుట్టూ చూశాడు.

గుడిసెలో మరోమూల రెండుపోట్లగిత్తల్లా రెండు ఆకారాలు. చిరుచెమటల చిత్తడి చప్పుడు!

దుప్పటి తలమీదుగా కప్పుకుని, గట్టిగా కళ్లు మూసుకుని పడుకున్నాడు. వాళ్ల శృంగారమధన రమ్య తరంగాలు అతని చెవుల్లోకి వద్దనుకున్నా చొరబడుతూనే ఉన్నాయి.

''ఇంక సాలుమామా! పొరపాట్న ఆ బాబుగాని లేశాడంటే సిగ్గు పోద్ది లే!'' గుసగుసగా అంటున్న మాటలు సుస్పష్టంగా వినిపిస్తూనే ఉన్నాయి.

★★★

మలికోడి కూసింది.

ఇంకా పూర్తిగా ఆరనిబట్టలు వేసుకుని బయలుదేరాడతను.

మూల చింకిచాపమీద గాఢనిద్రలో ఉన్నాడు ఆమె భర్త.

''మామావ నడిరెయ్యి దాటాకొచ్చాడు బాబూ!'' అంది ముచ్చటగా సిగ్గుపడుతూ.

వాళ్ల పేదరికాన్ని తీసెయ్యలేకపోయినా, తనకింత సాయం చేసిన ఆమెకి ఏదో చేయాలనిపించింది సీతాపతికి. పర్సులో ఉన్న అయిదు వందలనోటు తీసి ''ఇది ఉంచు'' అంటూ అందించాడు.

ఆమె నొచ్చుకున్నట్లు చూసింది.

''అది కాదు. రాత్రి నువ్వంత గొప్ప మనసుతో ఇంటికి రమ్మనుండకపోతే ఆ వానలో ఏమైపోయేవాడినో!'' అన్నాడు కృతజ్ఞతగా.

''అట్టా నువ్వేకాదు, ఎవరున్నా నేనాపాటి ఆదరం సూపేదాన్ని. అది మణిసిగా నా ధర్మం. నీకిచ్చిన జాంపళ్లకి కరీదు తీసుకున్నానంటే అది నా యాపారం. అదంతే! దీనికి మాత్రం కరీదు కట్టొద్దుబాబూ!'' అందామె.

చేతులు జోడించి నమస్కరించాడు సీతాపతి.

ఎందుకో అర్థంగాక నివ్వెరపోయిందామె.

'మనసుకి కనీసం పదేళ్ల వయస్సు తగ్గిన' సీతాపతినెక్కించుకొని బస్సు ఉదయగిరి వైపు పరిగెడుతోంది.

ఇంట్లోకి అడుగుపెడుతుండగానే ''రాత్రే వస్తానని ఇప్పుడా రావటం? మేమెంత కంగారుపడ్డామో తెలుసా? మమ్మల్ని ఇంత భయపెట్టినందుకు నీకు కఠిన శిక్ష వెయ్యాలి'' అంటూ దగ్గరకొచ్చిన నీరజను పొదివిపట్టుకుని, చటుక్కున పెదవులందుకుని వదిలి, ''ఇదేనా ఆ శిక్ష?'' అన్నాడు చిలిపిగా.

నీరజ ఆశ్చర్యంతో బొమ్మలా నిలబడిపోయింది.

★★★

చెల్లెలి పెళ్లి తరువాత నెలకే సీతాపతి నీరజాపతి అయినాడు.

శోభనం రాత్రి...

అలసటకీ, అలసటకీ మధ్య విరామంలో...

''బావా! శోభనం గదిలో ఈ సింహాన్ని జూలుపట్టి ఆడిస్తాననన్నాను. గుర్తుందా! ఆడదాని ముందు ఓడిపోని మగాడెవ్వరట! చూశావా? నేనే గెలిచాను'' అతని ఎదపై తలపెట్టుకుని చెంపలపై వేలికొనలతో సుతారంగా గీతలు గీస్తూ అంది నీరజ.

నిజమే! నీరజ ప్రత్యక్షంగా గెలవకపోయినా..తృప్తికీ, అసంతృప్తికీ మధ్య ఉండే పలుచని తేడాని విశ్లేషించిన 'ఆమె' రూపంలో గెలిచింది. మనసులో అనుకుంటూ-''అవున్నిజమే! నేనోడిపోయాను. ఈ తియ్యని ఓటమి జన్మ జన్మలకీ కావాలి!'' అంటూ ఆమె ఎదకనుమల నడుమలోయలో ముఖం దాచేసుకున్నాడు సీతాపతి.

అప్పటిదాకా అక్కడ చిక్కుపడిపోయిన వాయుదేవుడు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరై పక్కకి తప్పుకున్నాడు!

ఇద్దరూ గెలిచే మరో ప్రకృతి యుద్ధం మళ్లీ జరగబోతోంది!

★